
కథ

# రెండు సంద్రాలు

టి.ఎస్. జగన్మోహన్ & సోమంచి శ్రీధర్



భీముడివట్నం పూరి చివర... సముద్రతీరం. అర్ధరాత్రి దాటడంతో ఊరు ఊరంతా ఆదమరచి నిద్రపోతోంది. సగం మానవాకారం, సగం చేప ఆకారాలు గల స్త్రీపురుషులు ఇద్దరు ఆ రాత్రి, సముద్రపు ఒడ్డున ఇసుకలో కూర్చుని, కష్టసుఖాలు చెప్పుకుంటున్నారు. ఆ ఇద్దరూ భార్యాభర్తలు. ఈ మధ్యే ఆటల్లో పడి దారితప్పి, సొరచేపలు ఉండే చోటుకి వెళ్లిన వాళ్ల ఇద్దరు పసిపిల్లలను సొరచేపలు పొట్టనపెట్టుకున్నాయి. ఆ కడుపు శోకం వాళ్లనింకా వదల్లేదు.

"ఛీ! ఈ సముద్రం భయంకరమైంది! క్రూరజీవాలకు నిలయమిది. పసివాళ్లని అయినా చూడకుండా, కొరికి కొరికి నెత్తురుతో సముద్రమంతా రక్తమయం చేసి, అతి దారుణంగా మన పిల్లల్ని ఆ సొరచేపలు..." దుఃఖంతో గొంతు పూడుకుపోయి, అర్ధోక్తితో ఆగిపోయేడు, ఆ తండ్రి.

"జరిగింది తలుచుకొని మళ్లీ మళ్లీ బాధపడడం శుద్ధ దండగ! మన మనసులు రాయి చేసుకోవాలి! తప్పదు! మన పిల్లల జ్ఞాపకార్థం ఏదైనా మంచిపని తలపెడదాం!" అంది తల్లి బరువుగా నిట్టూరుస్తూ.

"మంచి పనంటే?"

"పదిమందికి ఏదైనా మేలు కలిగే పని!"

క్షణం సేపు ఆ మత్స్యపురుషుడు ఆలోచించాడు. "ఇది వర్సాకాలం! తుపాన్‌వల్ల సముద్రమంతా అల్లకల్లోలంగా ఉంది. బెస్తలు సముద్రం మీదికెళ్లి చేపలు పట్టే వీలులేదు. చేపలు పట్టకపోతే, ఇంటిల్లిపాదీ పస్తులు తప్పవు. పసిపిల్లలు ఆకలికి అలమటించిపోతూ ఉన్నారు. బెస్తలది దిక్కుతోచని పరిస్థితి! నిన్న వాళ్ల మాటలు వినడంతో, ఈ సంగతులన్నీ నాకు తెలిసాయి. మనం ఆ బెస్తలకి ఏదైనా???"

"ఏ జీవి పిల్లలైనా పిల్లలే! ఆ పిల్లలు ఆకలికి మాడకూడదు! మనం ఆ బెస్తలకి తోచిన సాయం చేద్దాం!" దృఢనిశ్చయానికి వచ్చేసింది ఆ క్షణంలోనే ఆమె. అతను తలపంకించాడు.

ఇంకాస్సేపు అక్కడే కూర్చొని, ఏం చేస్తే బావుంటుందో, ఎలా చెయ్యాలో ఆ ఉభయులూ నిర్ణయించుకున్నారు. ఆపై నీళ్లలోకి అంతర్ధానం అయ్యారు. సముద్రాన అలలు ఎగిసిపడుతున్నాయి.

000

మూడు రోజులు గడిచాయి.

తూరుపు దిక్కున సూర్యుడు దివిటీలా వెలుగుతున్నాడు. తుపాను తెరిపినివ్వడంతో, వలలు సరిచేసుకుంటూ, బెస్తలు కబుర్లు చెప్పుకోసాగారు.

"పేదోళ్లకి కట్టకాలంలో ఆ దేవుడే అడ్డుపడతడు. ఒడ్డు ఎంబడి మంచి ముత్యాలు దొరికినైగనుక, మన గుంటలు బతికినారు. నేకపోతే అదాట్నే కునికీసేవోరు గందా! ఆ గంగానమ్మ ఇట్టా దయ చూపినాది!" సముద్రం వైపు తిరిగి ఓ ముసలాడు దణ్ణం పెడుతూ, ఈ మాటలనీ అనంగానే, కుర్రప్పల్సామి గయ్యిమన్నాడు.

"వల్లకోస్! సివాద్రిమావఁ వయినమంతా కళ్లారా జూసి చెప్పినాడు. సగం మడిసి, సగం సేప రూపుగల ఓ ఆడదాయి, ఓ మగోడు ఒడ్డుంటే, మునిమాపేల ముత్యాలు జల్లుకుంటు వెళ్లిపోయారంట!"

"ఏ రూపు కట్టొస్తే ఏం? భగమంతుడు భగమంతుడే కదా! మచ్చావతరాన మనల్ని బతికించినాడు!" మళ్లీ దణ్ణం పెట్టాడు ముసలాడు, ఈసారి ఆకాశం కేసి చూసి.

కుర్రప్పల్సామికి మాత్రం ఆ ఇద్దరూ దేవుళ్లలా తోచలేదు. ఏదో ఆలోచిస్తూ ఉండిపోయాడు, వాదనకి దిగడం ఇష్టంలేక.

000

వారం రోజుల తర్వాత...

ఓ అసుర సంధ్యవేళలో... కుర్రప్పల్సామి, సివాద్రిమావా పూటుగా తాటికల్లు పట్టించి, సముద్రపొడ్డున మాటాడుకుంటున్నారు. కుర్రప్పల్సామి ఎదుట ఈటే, ఇనుపగేలాలూ ఉన్నాయి. సివాద్రి ముందు వేట కొడవలి ఉంది.

"మావా! నా మాటినుకో! నిన్న దుబాయి నుంచి వచ్చిన ఆ అరబ్బోళ్లు, ఆ ఆడా, మగా సేపమడుసులను పానాలతో పట్టితెచ్చి, వాళ్లకియ్యమని నాకు బంగారం బయానా యిచ్చినారు. ఆళ్లకా ఆడదాయి మీన మోజెక్కువగా వుండాది! అది పానాలతో దొరకనేదంటే, పానం తీసైనా తెచ్చిస్తే సాలన్నారు... బంగారం బిసకత్తులు యిత్తామన్నారు. ఈ దెబ్బతో మన దరిద్రమంతా ఒదిలిపోతాది. మనం ఈ నాటు పడవ వొగ్గేసి, మరపడవలు కొనుక్కొని, మారాజులమైపోవచ్చు! కాదనమాకు! ఆ సేపమడుసుల్ని ఎక్కడ్జూసినావో కూసింత సెప్పు! సచ్చి నీ కడుపున పుడతా!" అని బ్రతిమాలసాగాడు కుర్రప్పల్సామి.

"ధూ! నీ జిమ్మడ! మనకి మేల్జేసినోళ్ల పానాలు దీస్తానంటావా? ఈ పాపిస్టిపనికి నేన్నీకు సాయం జెయ్యాల్నా? ఎదట గంగమ్మ సాచ్చికముంది! పైన దేముడుండాడు! ఇస్మంటి ఎదవపన్లు నా జనమలో తలపెట్టన్నోరి కుర్రప్పల్సామిగా!" అని తూలుతూ లేచాడు సివాద్రి. మాటా మాటా పెరిగింది. వేట



## తమిళంలో అమీశ

'కహోనా ప్యార్ హై'తో టాప్ అయిపోతాననుకున్న తరుణంలో, ఆ చిత్రం హీరోయిన్ అమీశాపటేల్, రెండు తమిళచిత్రాలూ ఒప్పుకుంది. మొదటి చిత్రం 'ఎన్న విలై అళగే' (అందమా, నీ వెల ఎంత?). ఇందులో మరో హీరోయిన్ మీరాజాస్మిన్, హీరో ప్రశాంత్. ఇదింకా పూర్తి కాలేదు. రెండో చిత్రం 'గీద్దై'. హీరో విజయ్. 'కహో నా ప్యార్ హై' చిత్రంతో ఆకాశాన్నంటవలసిన అమీశ కెరీర్‌గ్రాఫ్ కిందికి దిగటంతో ఈ చిత్రాలూ తాత్కాలికంగా స్లో అయ్యాయి. 'గదర్' చిత్రం వచ్చాక అమీశక్కూడా మంచి గుర్తింపు వచ్చి, ఈ తమిళచిత్రాలు కూడా మళ్లీ షూటింగులు జరుపుకుంటున్నాయి.

ఎన్.

కొద్దిల్లో ఓ వేసు వేసేసిరికి, సివాద్రి రక్తపుమడుగులో, పీక తెలిగి గిలగిల కొట్టుకోసాగాడు. వేటు వేసిన కుర్రప్పల్స్వామి సముద్రపు నీళ్లలో కొడవలి కడగడానికి వచ్చి, కొద్ది దూరంలో తననే భయంభయంగా గమనిస్తున్న రెండు విచిత్రాకారాలను చూసేడు. ఆ ఆకారాలు సగం చేప, సగం మనిషి రూపంగల భార్యాభర్తలది! క్షణంలో ఒడ్డుకి ఉరికి, ఈటెని అందుకుని, గురి పెట్టి, ఆడ ఆకారం కేసి విసిరేడతను. కుర్రప్పల్స్వామి గురి తప్పలేదు! ఆ ఈటె ఆ ఆడ ఆకారం గుండెల్లో సూటిగా దిగబడింది. ఆ ఆడ ఆకారం గిలగిలలాడిపోయింది బాధతో. మరికాస్సేపట్లో, ఇనుపగేలాలూ, వలలూ పట్టుకొని కుర్రప్పల్స్వామి ఆ మత్స్యస్త్రీని పట్టి బంధించడానికి, అటుగా పరిగెత్తాడు... కానీ... ఆ పురుషాకారం తన భార్యని రెండుచేతులతో మోసుకుంటూ, క్షణాల్లో, సముద్ర జలాలడుగున మటుమాయమైంది.

000

యానాం సముద్రతీరం... అమావాస్య రాత్రి. భార్య మరణం వల్ల బాధ, ఏదో కసి మనసంతా రగులుకోగా, ఏకాంతంలో, చుక్కల కేసి చూస్తూ, ఒడ్డున ఇసుకలో ఆ మత్స్యపురుషుడు కూర్చుని, దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. ఆ రోజు... భార్య చావుబతుకుల్లో ఉండగా...

"మేలు చేసిన నిన్నీస్థితికి తెచ్చిన ఆ హీనమానవుడి అంతు చూస్తాను! మానవజాతినంతా నాశనం చేస్తాను! కృతఘ్నులు!" ఆక్రోశంతో అన్నాడతను.

"వాకిలా చావు రాసి పెట్టుంది! ఆ బలహీనమానవుల్ని నిందించి ఫలమేమిటి? మంచి చెడులు అనేవి జీవరాసులన్నింటికి సహజం! ఒక్క మానవుల్లోనే చెడు లేదు! ఏ పాపం ఎరుగని మన పసిపాపలని సొరచేపలు కడుపున పెట్టుకోలేదా? అదీ చెడే కదా! మనషుల మీదే కాదు! ఏ జీవజాతిమీదా ద్వేషం పెట్టుకోకండి! అన్నీ ఆ భగవత్సృష్టే!"


'అలా కళ్లు మూసేముందు తన కళ్లు తెరిపించి మరీ తన భార్య శాశ్వతంగా దూరమైంది. కానీ... ఎంత వద్దనుకున్నా తనలో మానవద్వేషం నానాటికీ పెరుగుతోందే గాని తగ్గడం లేదు! ఇది తగ్గే దారే లేదా?' అతను బాధగా నిట్టూర్చేడు. ఆకాశాన ఓ చుక్క ఫక్కుమంది.

000

సముద్రతీరానికి అల్లంతదూరంలో... వీధరుగులతో కళకళలాడే రెండు పెంకుటిల్లు కనిపిస్తూంటాయి. కుడివైపింట్లో ఎనభైఏళ్ల 'కామేశ్వరమ్మగారు' ఒంటరిగా జీవిస్తున్నారు. ఆ పక్కింట్లో 'లలిత' అనే ఉద్యోగస్థురాలు, తన ఆరేళ్ల పెంపుడు కూతురు 'నీహారిక'తో నివసిస్తోంది. ఆమె భర్త 'మద్రాసు'లో బ్యాంక్ ఉద్యోగి. ట్రాన్స్‌ఫర్‌కోసం శతవిధాల ప్రయత్నిస్తున్నాడు. లలిత గవర్నమెంట్ స్కూల్‌లో టీచరు. కామేశ్వరమ్మగారి కొడుకు తన భార్యాపిల్లలతో అమెరికాలో ఉంటున్నాడు, తల్లిని తనమానానికి తనని వదిలేసి. దాంతో లలిత ఆవిణ్ని ఈ వృద్ధాప్యంలో కంటికి రెప్పలా చూసుకుంటోంది. ఆవిడకి తను కూడా లలితలా ఓ పాపని తెచ్చిపెంచుకోవాలన్న కోరిక బలంగా ఉన్నా, తన వయసుని దృష్టిలో పెట్టుకొని, అందుకు తెగించలేకపోయారు. లలితనే తన కన్నకూతురిలా, నీహారికని స్వంత మనమరాలిగా భావించుకుని, తృప్తి పొందసాగారు. అయినా, అసురసందెవేళల్లో... ఆకాశన చీకట్లు ముసురుకొనే సమయాన... ఆవిడ హృదయంలో బాధ సుళ్లు తిరిగి, అల్లకల్లోలానికి గురి చేస్తుంటుంది. అలాంటప్పుడు తన బాధ ఇంకొకరికి కంటపడటం ఇష్టంలేక, నీహారికని తోడుతీసుకుని, సముద్రవొడ్డుకి వెళ్లి కూర్చుంటూ ఉంటారు. నీహారిక ఇసుకలో పిచ్చుకగూళ్లు కట్టుకుంటూ, ఆడుకుంటున్న సమయాన, కామేశ్వరమ్మగారు ఇంటిఖర్చులు రాసుకునే పాతడైరీలో భద్రంగా దాచుకున్న మనుమరాలు 'భవతారిణి' ఫొటోని చూసుకుంటూ, కంట తడి పెట్టుకుంటుంటారు. ఇది దాదాపుగా ఆ ఉభయులకీ నిత్యకృత్యమై పోయింది.

ఆ రోజు...కార్తీకపౌర్ణమి! కామేశ్వరమ్మగారి పుట్టినరోజు! కొడుకు ఫార్మాలిటీ ప్రకారం, అమెరికానుంచి బర్త్‌డే గ్రీటింగ్ కార్డ్‌ని పంపి, చేతులు దులిపేసుకున్నాడు. చంద్రోదయ సమయం! ఆకాశాన, అంబుధిపైనా 'భవతారిణి' చిరునవ్వులు చిందే మోమే ఆ మామ్మగారికి కనిపించింది. కంటి నుండి ఒక నీటి బిందువు ఇసుకలో పడి ఇంకిపోయింది. సముద్ర హృదయం దద్దరిల్లేలా దారుణంగా ఘోషిస్తోంది ఉత్తుంగతరంగాలతో. నీహారిక కట్టుకున్న ఇసుక గూడును ఒక కెరటం లాక్కుపోయింది. నీహారికి ఒళ్లుమండింది. కోపంతో రాయి పట్టుకొని, త్రేతాయుగం నాటి శ్రీరాముడిలా సముద్రంవైపు ఒక అడుగేసింది.

సరిగ్గా అదే సమయాన...తొందరలో కుర్రప్పల్స్వామి నీటిలో పారేసి పోయిన వేట



## హీరో అయిన పోలీసు అధికారి

సినిమాల్లో హీరోలు పోలీసు ఆఫీసర్లుగా నటించటం మనకు తెలుసు. కానీ ఇప్పుడో పోలీసు అధికారి హీరో అయిన వైనం బాలీవుడ్‌లో జరిగింది. సుశోవన్ బెనర్జీ అనే ఐపిఎస్ అధికారిని నటనారంగం వరించింది. ఏదో పని మీద ఓ టీవీ నిర్మాతను కలుసుకునేందుకు వెళ్లిన సుశోవన్‌ను, 'పర్‌ఛాయియా' (నీడలు) సీరియల్‌లో చెయ్యమని ఆ నిర్మాత అడిగాడు. అటు పైన అందులో అతని నటన చూసిన సినీనిర్మాతలు సల్మాన్‌ఖాన్, అర్బాజ్‌ఖాన్, తదితరులు నటిస్తున్న 'సంఘార్' చిత్రంలోనూ, మనోజ్‌బాజ్‌పాయి, సోనాలీకులకర్ణి నటిస్తున్న 'హసన్'లోనూ తీసుకున్నారు. సెట్ల మీద తీరిక వేళల్లో చుట్టూ చేరిన నిర్మాతలు, సుశోవన్‌ను అడిగేదేమిటో తెలుసా? రకరకాల సందర్భాల్లో అతను కలిసిన నక్సలైట్లు, దోపిడిదొంగలు, ఇంకా భయంకర సంఘటనలను గురించి. అతని అనుభవాల నుంచి కొత్త సినిమాలకు కథలు రాబట్టాలని వారి ఉద్దేశం. "నేనూ నా జీవితంలో సినిమాల్లో చూపించే సన్నివేశాల వంటివి ఎదుర్కొన్నాను. ఆ క్షణంలో నిర్ణయాలు తీసుకోకపోయినట్లయితే బ్రతకటం వుండదు" అనే సుశోవన్‌కు నటన కూడా బాగుందట. "కెమెరా ముందుకొచ్చిన ప్రతి సారీ, మనమేమిటో మరిచిపోయి, మరో వ్యక్తిలా చేయాలి. నాకిది చాలా ఎగ్జయిటింగ్‌గా వుంది" అంటున్నాడు. నకిలీ లోకంలోకి అడుగు పెట్టిన అసలైన పోలీసాఫీసరు అతను మరి!

ఎస్.

కొడవలిని భద్రంగా దాచిన మత్స్య పురుషుడు, పున్నమివేళ రగుల్తున్న భార్యావియోగ వేదన దుర్భరం కాగా, ఆ కొడవలికి ఇవాళ పనిని కల్పించదలచి, దానితో మెడ తెగ నరుక్కోబోతూ, 'నీహ' కంటబడ్డాడు.

"ఏయ్! నువ్వేనా నా గూడుని పాడు చేసింది?" కోపంగా అరిచింది ఆ పాప. ఓ క్షణం అతనికేమీ అర్థం కాలేదు. మరుక్షణమే కత్తిని పాప కంటపడకుండా దాచేస్తూ, "నే... నే...నేనేం చెయ్యలేదుపాపా!" అన్నాడు అమాయకంగా.

"పాపా కాదు! 'నీహ' అని పిలువ్! మా అమ్మా అల్లదిగో... ఆ క్కడ కూర్చున్న ఆ మామ్మగారూ నన్నలాగే పిలుస్తారు!" హుందాగా అంది నీహ.

"నీహావా! నీ పేరదేనా?" నవ్వేడతను.

"అచ్చంగా అదే కాదనుకో! అయినా అమ్మా, నాన్నా, పక్కింటి అంకుల్ నన్నలాగే పిలుస్తారు. నా ఫుల్‌పేరేమో నీహారిక!"

"అంటే అర్థం ఏంటో నీకు తెల్సా నీహ పాపా?"

"ఏమో? పెద్దాళ్లు పెట్టే పేర్లకి అర్థం పెద్దాళ్లకే తెలుస్తుంది! పిల్లలకి తెలీదు!" అదేదో రూలన్నట్లు బలంగా చెప్పింది నీహ.

"పిల్లలు పెద్దాళ్లయ్యాక వాళ్ల పేర్లకి అర్థాలూ, పిల్లలకి ఆ పేర్లు పెట్టడంలో పెద్దవాళ్ల మనోభావాలూ అర్థమవుతాయి"

"ఏంటో నువ్వూ మానాన్నలాగే అర్థం కాకుండా మాటాడుతున్నావ్! ఇంతకీ నాపేరుకి అర్థం తెల్సా?" సూటిగా ప్రశ్నించింది నీహ.

"ఆఁ! 'మంచు' అని అర్థం!"

"ఓస్! అంతేనా? మరైతే ఆ పేరే నాకు మా అమ్మా, నాన్నా పెట్టొచ్చుగా! ఇదెందుకు పెట్టడం?"

"మంచు అంటే బాగుండదని!" తనకి ముక్కూమొహం తెలీని నీహ తల్లిదండ్రులను అతను వెనకేసుకు రాబోయేడు. అయితే నీహ ఠక్కున "ఎందుకు బాగుండదు?" అనేసరికి సమాధానం తోచక బిక్కమొహం పెట్టాడు.

ఆ తర్వాత నీహ అతనికి ఇసుకలో గుళ్లు ఎలా కట్టాలో నేర్పింది. పెద్ద కెరటం వచ్చి ఆ గుళ్లని ధ్వంసం చేసిపోతే, చప్పట్లు కొడుతూ, సంతోషాన్నెలా వ్యక్తం చేయాలో నేర్పింది. 'ఆటల్లో దెబ్బతగిల్తే ఉమ్మి రాసుకుంటే పోతుంద'ని చెప్పింది. దెబ్బ తగిలిందని వూరికే ఏడుస్తూ కూర్చుంటే, 'బూచాడెత్తుకు పోతాడ'ని భయపెట్టింది. 'బూచాడంటే నిజంగా బూచాడు కాదనీ, చీకటే' అని వివరించింది. మామ్మగారి గురించి చాలా చెప్పింది. డైరీలో పాపని గురించి, 'అమెరికా అంకుల్' గురించి చెప్పింది. ఎన్ని గంటలు మాట్లాడు కున్నా, ఎన్ని రోజులు తరబడి చెప్పుకున్నా తరగనివి వాళ్ల కబుర్లు! ఆ

ఈ కథలో 98 శాతం 'నీరద్'ది! 'విద్యారణ్య' స్కూల్లో ఆరోక్లాస్ చదివే పదకొండేళ్ల పసివాడి మనఃపథాన మెరిసిన సుందరస్వప్నమీ కథ! అందుకే ఈ కథలో ఫాంటసీ ఎలిమెంట్‌తోపాటు హ్యూమన్ ఎలిమెంట్ కూడా సమపాళ్లలో చోటు చేసుకుంది. పిల్లల నుంచి మన పెద్దవాళ్లం నేర్చుకోవలసింది చాలా ఉందని ఈ కథ నిరూపిస్తుంది.

ఇక నేను ఈ కథలో చేసిందంతా ఓ పసివాడు గీసిచ్చిన రేఖా చిత్రానికి స్థలకాలాది వర్ణనల వర్ణచిత్రంగా రూపుదిద్దడమే! ఏభైయేళ్ల వృద్ధుడు ఏ పసివాడి ఆలోచనాస్థాయికి ఎదగడమేమంత ఆషామాషీ వ్యవహారం కాదు గనుక క్లిష్టత, భావ కాఠిన్యం వంటి పొరపాట్లు దొర్లితే అందుకు పూర్తి బాధ్యత నాదేనని సవినయంగా పాఠకులకు మనవి చేసుకుంటూ...

టి.ఎస్. జగన్మోహన్

అమాయకపు మాటల వెనుక పాప తనకి తెలియకుండానే ఎన్నో జీవిత సత్యాలను అతనికి బోధపరిచింది. ఇప్పుడతను తన భార్యాపిల్లల్ని తలుచుకొని ఊరికే బాధ పడటం లేదు. అలా ఊరికే ఏడిస్తే తనని చీకటి బూచెత్తుకు పోతుందోమోనని భయపడ్తున్నాడు కూడా!

000

ఒకరోజు...పాప అతనితో ఆటలాడి, కబుర్లు చెప్పి బాగా చీకటిపడ్డంతో మామ్మగారి చేయి పట్టుకొని నడిపించుకుంటూ, ఇంటి ముఖం పడుతోంది. చీకటి తెరలను చీల్చుకొని, దీపాల్లా కదలాడే ఆ రెండు ఆకారాలనూ తదేకంగా చూస్తూన్న ఆ మత్స్యమూర్తి...

'సముద్రంలో సొరచేపలవంటి క్రూరజీవాలే కాదు, సాధుజీవాలు కూడా ఉన్నాయి. అలాగే, అటు... ఆ జనసముద్రంలో కృతఘ్నులూ, నేరస్థులే కాదు! 'పాప'లాంటి నిర్మలమైన మనుషులున్నారు. కామేశ్వరమ్మగారి లాంటి సాధుమూర్తులున్నారు!' అనుకొని, గుండెల మీంచి బరువు తొలిగిపోయినట్లూ, ఓ మహత్తర జీవితసత్యాన్ని కనుగొన్నట్లు తేలిగ్గా, ఆనందంగా నిట్టూర్చాడు, తనూ ఇంటికి మర్లుతూ.

తుప్పు పట్టిన వేటకొడవలి సముద్రతీరపు ఇసుక లోపలెక్కడో భూస్థాపితమైపోయింది. ఇప్పుడక్కడ ఒక ఎండ్రకాయ చిన్నబిలం చేసుకొని, అందులో హాయిగా జీవిస్తోంది!!! ■